| ప్రశ్నలు | జవాబులు |
|---|---|
| 1. భారతీయ భీమా పరిశ్రమకి నియంత్రణ సంస్థ ఏది? | – **IRDAI** |
| 2. భీమా సంస్థ నడిపే ఏ భీమా పథకం ప్రభుత్వం ద్వారా స్పాన్సర్ చేయబడలేదు? | – జన ఆరోగ్య |
| 3. ఆధునిక భీమా వ్యాపారం మూలాలు ఎక్కడ కనుగొనబడ్డాయి? | – లాయిడ్ కాఫీ హౌస్ |
| 4. రిస్కు సంభవించే అవకాశాల్ని తగ్గించేందుకు తీసుకునే చర్యలను ఎలా పిలుస్తారు? | – నష్ట నివారణ |
| 5. భారత్‌లో తప్పనిసరి భీమా ఏది? | – మోటార్ 3rd పార్టీ |
| 6. తన భీమా పాలసీకి సంబంధించి ఫిర్యాదు ఉన్న వినియోగదారుడు **IRDAI** ను దేని ద్వారా సంప్రదించగలరు? | – **IGMS** |
| 7. శ్రద్ధగా వినడమంటే? | – వక్తపట్ల శ్రద్ధ చూపటం, నవ్వడం, అప్పుడప్పుడూ తలూపడం, ఫీడ్‌బ్యాక్ ఇవ్వడం |
| 8. వినియేగదారుని విలువైన వస్తువులు మరియు సేవలు లేదా నష్టపరిహారాలు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించే ఫోరాలు? | |
| **రూ. 20 లక్షల దాకా** | – జిల్లా ఫోరం |
| **రూ. 20 లక్షలు మించి రూ. 100 లక్షల దాకా** | – రాష్ట్ర ఫోరం |
| **రూ. 100 లక్షలు మించి** | – జాతీయ ఫోరం |
| 9. ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మెన్‌ని ఏ సమయంలోపు కలుసుకోవాలి? | – ఏడాది లోపు |
| 10. భీమా చట్టం 1938 లోని సౌలభ్యాలకు, దానికి అనుగుణమైన నియంత్రణలకు 'భిన్నంగా' పనిచేస్తే, ఏజెంట్‌కు విధించే జరిమానా ఎంత? | – రూ. 10 వేల వరకు |
| 11. ఏజెంట్ ఒక భీమా సంస్థకు రాజీనామా చేసి కొత్త భీమా సంస్థకు చేరడానికి (దరఖాస్తు ఇవ్వడానికి) గల గడువు? | – పాత భీమా సంస్థ రద్దు ధృవీకరణ పత్రం జారీ చేసిన "90" రోజుల తర్వాత |
| 12. అడిగినా, అడగకపోయినా, ప్రతిపాదిస్తున్న రిస్కుకి గల అన్ని రకాల ముఖ్యమైన వాస్తవాల్ని స్వచ్ఛందంగా, ఖచ్చితంగా వెల్లడించడమే | – ఉబెర్రిమ ఫేడ్స్ |
| 13. ఒక వ్యక్తి తన స్నేహితుడికి భీమా చేయవచ్చా? | – చేయకూడదు |
| 14. చెల్లుబాటయ్యే ఒప్పందంలో ఏ అంశం ప్రీమియంలో భాగంగా ఉంటుంది? | – పరిగణ |
| 15. భీమాలో పాటించబడే న్యాయసూత్రాల్లో అన్నింటిలోకి చివరి సూత్రం | – దగ్గరి కారణం |
| 16. జీవిత భీమా విషయంలో తప్పనిసరిగా భీమా ప్రయోజనాంశం ఎప్పుడు ఉండాలి? | – భీమా తీసుకునే సమయంలో మాత్రమే |
| 17. **HLV** సిద్ధాతం కనుగొన్నది ఎవరు? | – హూబెనర్ |
| 18. సమతుల (లెవల్) ప్రీమియం ఎప్పుడూ ------------ గా ఉంటుంది. | – స్థిరంగా |
| 19. ఏ భీమా ప్లాన్లలో పొదుపు అంశం కనీసంగా లేదా అసలు లేకుండా ఉంటుంది? | – కాలవధి (టర్మ్) భీమా పాలసి |
| 20. జీవిత భీమాలో చూడవలసిన చివరి అంశం ----- ? | – ఒప్పందం |
| 21. పొదుపులో గల రెండు రకాల నిర్ణయాలు? **a)** వినియోగాన్ని వాయిదా వేయడం **b)** ద్రవ్య రూపం నుండి దూరంగా ఉండటం | – **a)** మరియు **b)** |
| 22. ఆర్థిక ఉత్పత్తులు రకాలు :– | |
| **a)** లావాదేవీల ఉత్పత్తులు | – బ్యాంకు డిపాజిట్లు, ఇతర పొదుపు సాధనాలు |
| **b)** కంటిజెన్సీ ఉత్పత్తులు | – భీమా |
| **c)** సంపదలు కూడబెట్టి ఉత్పత్తులు | – షేర్లు, బాండ్లు, రియల్ ఎస్టేట్ |
| 23. ఆర్థిక ప్రణాళిక మొదలు పెట్టడానికి సరియైన సమయం? | – మొదటి జీతం అందుకున్నప్పటి నుంచి |
| 24. ఒక పూర్తికాలపు జీవిత భీమాకి చెల్లించే ప్రీమియం, ఒక కాలవధి (టర్మ్) భీమాకి చెల్లించే ప్రీమియం కంటే ----- గా ఉంటుంది? | – బాగా ఎక్కువగా |
| 25. టర్మ్ తగ్గించుకునే భీమాలో చెల్లించిన ప్రీమియంలు కాల క్రమేణ | – స్థిరంగా ఉంటాయి |

26. పొదుపు, పెట్టుబడుల విషయంలో మనం బాగా గుర్తించాల్సిన అంశం – వనరుల తాత్కాలిక కేటాయింపు

27. వేరియబుల్ (అస్థిర) మరియు యూనివర్సల్ జీవిత భీమాలు – శాశ్వత భీమా పాలసీలు

28. యూనివర్సల్ జీవిత పాలసీ మొట్టమొదట ఎక్కడ పరిచయం చేయబడింది? – **USA**

29. జీవిత భీమా సంస్థల అన్‌బండ్‌లింగ్ దేనిని సూచిస్తుంది? – రక్షణ & పొదుపుల విభజన

30. ప్రధాన వ్యక్తి మరణం లేదా పని చేయలేని అసమర్థత వల్ల సంభవించే నష్టాలకు ఇచ్చే భీమా? – ప్రధాన వ్యక్తి భీమా (కీమ్యాన్ ఇన్సూరెన్స్)

31. **MWP** చట్టం సంబంధించిన కేసులకు క్లెయింట చెక్‌లను ఎవరికి చెల్లిస్తారు? – ధర్మకర్తకు

[**Note:** ఒక వేళ పాలసీదారుడు ధర్మకర్తను నియమించకపోతే అప్పుడు ఆ క్లెయిం చెక్‌లను పాలసీదారుని యొక్క రాష్ట్ర అధికారిక ధర్మకర్తకు చెల్లించాలి]

32. తమ ఆస్తిని కొల్లేటరల్‌గా కుదవపెట్టిన రుణ గ్రహీతల వద్ద వడ్డీ వసూలు చేసి, ఆస్తి స్వాధీనాన్ని మాత్రం వారికే వదలడాన్ని ............ అంటారు. – తనఖా

33. **ULIP's** విషయంలో పెట్టుబడి రిస్కుని ఎవరు భరిస్తారు? – భీమాదారుడు

34. ప్రీమియం నిర్ణయించడానికి మరియు వడ్డీరేట్లకు గల సంబంధం ఏమిటి? – వడ్డీరేటు ఎంత ఎక్కువగా అంచనా వేస్తే ప్రీమియం అంత తక్కువగా ఉంటుంది

35. భీమా సంస్థల ద్వారా ఆస్తుల విలువ పరిగణనకు సంబంధించి, ఆ జీవిత భీమా సంస్థ దాని ఆస్తులను ఏ విలువతో కొనుగోలు చేస్తుంది. – పుస్తకపు విలువ ( **book Value** )

36. పాలసీదారుడు ఓ పాలసీని కొని, దానిని వద్దనుకుంటే, అతడు/ఆమె ఎంత కాలంలో తిరిగి ఇచ్చి తన సొమ్మును తిరిగి పొందవచ్చు – 15 రోజులలోపు (స్వేచ్ఛా పరిశీలన)

37. వైద్య పరిశీలకుడి నివేదికలో ఏ అంశాలు పరిశీలిస్తాడు? – ఎత్తు, బరువు, రక్తపోటు ( **BP** )

38. వయసు నిర్ధారణకు, భీమా సంస్థలకు సాక్ష్యాలుగా ఇవ్వవలసిన పత్రాలు రెండు రకాలు

**a) ప్రామాణిక పత్రాలు**

- పాఠశాల/కళాశాల ధృవీకరణ పత్రం
- మునిసిపల్ రికార్డ్స్ నుండి జారీ చేసిన పత్రం
- **PAN** కార్డు
- పాస్ పోర్టు
- బాప్టిజం సర్టిఫికేట్
- రక్షణ శాఖ జారీచేసిన **Id** కార్డు

**b) ప్రామాణికేతర పత్రాలు**

- జాతక చక్రం
- రేషన్ కార్డు
- గ్రామ పంచయితీ జారీ చేసినది
- స్వీయ పత్రం

39. భీమా సంస్థకి మరియు భీమాదారునికి మధ్య గల ఒప్పందమునకు సాక్ష్యంగా నిలచే దస్తావేజు పత్రం ఏది? – పాలసీ బాండు

40. ఓ ప్రామాణిక భీమా పాలసీ బాండుకు మొదటిగా నిలిచేది? – పాలసీ షెడ్యూల్

41. ఒప్పందం రాసే సమయంలో గర్భం కారణంగా ఓ మహిళ చావు సంబంధించగలదని ఎదురు చూసే పరిస్థితిని నివారించగల షరతు ఏ ప్రామాణిక పాలసీ? – "నిర్దిష్ట పాలసీ నిబంధనలు"

42. పాలసీని కాలాతీతమైనట్టు ఎప్పుడు భావిస్తారు? – ప్రీమియంను అనుగ్రహ వ్యవధి (నెల/31 రోజులు) తర్వాత కూడా చెల్లించకుంటే

43. ఒక భీమా పాలసీ కోసం, నామినేషన్‌ను భీమా చట్టం, 1938 లోని ఏ సెక్షన్ క్రింద అనుమతిస్తారు? – సెక్షన్ –39

44. ఒక భీమాంకన కర్త అన్ని ప్రతికూల/ వ్యతిరేక కారకాలకు సానుకూల రేటింగ్‌పాయింట్లు ఏ పద్ధతి ద్వారా చేస్తారు? – సంఖ్యాపరమైన

45. మరణ క్లెయిమ్‌ను శీఘ్ర మరణ క్లెయిమ్‌గా ఎప్పుడు పరిగణిస్తారు? – భీమా చేసిన వ్యక్తి పాలసీ అమల్లో ఉన్న 3 ఏళ్ల లోపు

46. **IRDAI** నియంత్రణల ప్రకారం, ఒక జీవిత భీమా పాలసీ క్రింద చేసే క్లెయిమ్ సంబంధిత పత్రాలు మరియు అవసరమైన వివరణలు స్వీకరించిన ........... రోజుల్లోపు చెల్లించబడాలి లేదా వివాదానికి గురై ఉండాలి? – 30 రోజులలో